మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# అస్తవ్యస్తంగా జూరాల ప్రధాన ఎడమ కాలువ

- చివరి ఆయకట్టుకు సాగునీరు ప్రశ్నార్థకమే
- కాలువల నిండా జమ్మగడ్డి, పాడైపోయిన కాలువ ఇరుపక్కల లైనింగులు

**వీపనగండ్ల జూన్ 10 ప్రభాతవార్త:** జూరాల ప్రధాన ఎడమ కాలువ వీపనగండ్ల చిన్నంబావి పెంట్లవెల్లి మండలాలకు సాగునీరు ప్రధాన భూమిక పోషిస్తుందని చెప్పవచ్చు ఈ నీళ్లు లేకపోతే వర్షాధారం పైన ఆధారపడి పంటలు సాగు చేస్తే సాగుచేసిన రైతులు మొత్తం అప్పుల పాలు కావాల్సిందే పంటలు చేతికి రావడం కష్టం అని చెప్పవచ్చు ప్రదానంగా ఈ మండలాలలో మినుము, విర, వేరుశనగ, మక్కలు, మిరుప, ఎక్కువగా సాగు చేస్తుంటారు అయితే సకాలంలో వర్షాలు లేకపోవడం వల్ల ఈ పంటలు మధ్యలోనే ఎండిపోయి పరిస్థితి ఉంటది అయితే ప్రధానంగా జూరాల ఎడమ కాలువ పైన 19 డి స్ట్రిబ్యూటర్ నుండి గోపాల్దిన్నె రిజర్వాయర్ నిండుకోని బ్రాంచ్ కెనాల్ వరకు మధ్యలో 36 డిస్ట్రిబ్యూటర్ నుండి చిన్నంబావి ప్రాంతంలోని దాదాపు పదివేల ఎకరాలకు పైగా ఆయకట్టు దాని కింద ఉండగా సాగునీరు జూరాల నుండి అందిస్తున్నాయి అదేవిధంగా బ్రాంచి కెనాల్ లో అందులో కూడా దాదాపు 5 వేల ఎకరాలకు పైగా సాగునీరు అందుతుంది 19వ డిస్ట్రిబ్యూటర్ వరకు సాగుభూమి దాదాపు 10.000 ఎకరాలకు దగ్గర దగ్గరగా ఉంటది ఈ మొత్తం ఆయకట్టు కింద దాదాపు వేల ఎకరాలకు సాగునీరు జూరాల ప్రధాన కాలువ ద్వారా అందుతుంది అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ప్రభుత్వాలు జూరాల కాలువ మెయింటెన్స్ కోసం నిధులు కేటాయించి ప్రధాన కాలువలో ఏర్పడే చెత్తాచెదారం జమ్ము గడ్డి చెట్లు



జూరాల ప్రధాన కాలువలో పాడైపోయిన లైనింగ్



కాలవనిండా మొలిచిన గడ్డి.. పేరుకుపోయిన చెట్లు

లైనింగ్ పాడైపోయినటువంటివి డిస్ట్రిబ్యూటర్లకు గాని ముందుగా నీళ్లు వెళ్లాలంటే వాటిని బాగు చేసేటటువంటి అవకాశం అప్పట్లో ఎక్కువగా ఉండేది అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మహబూబ్‌నగర్ జిల్లాలోని జూరాల ప్రియదర్శిని ప్రాజెక్టుకు మెయింటెన్స్ కోసం నిధులు విడుదల చేయకపోవడంతో ఆ కాలువల్ని ఆయకట్లుకు నీరు సరిగ్గా అందించలేక అస్తవ్యస్తంగా పాడైపోయినవని చెప్పవచ్చు అంతేకాక కనీసం ఉద్యోగస్తుల జీతాలకుకూడా నిధులుఅందించలేని దుస్థితిగత పది సంవత్సరాల్లో నెలకొన్ని ఉన్నది అయితే చివరి ఆయకట్టు వరకు రెండవ పంటకు కూడా సాగునీరు అందించాలంటే మొదటి పంట వర్షాకాలం ఉంటది కాబట్టి పూర్తిగా నీరు అందే అవకాశం ఉంటది అయితే రెండవ పంటకు నీరు అందక రైతులు వేసుకున్న పంటలు చేతికి అందక మధ్యలోనే పంటలు ఎండి పోయి పరిస్థితిఏర్పడుతుంది ఈవిషయాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించకుండా జిల్లాలో అతి పెద్ద ప్రాజెక్టు అయినా జూరాలకు నిధులు కేటాయించి అస్తవ్యస్తంగా ఉన్న లైనింగ్‌లు కానీ జమ్మా గడ్లు గాని పూడికతీత చెట్లను తొలగిం చడం తదితర పనులు పూర్తి చేస్తే చివరి ఆయకట్టు నీళ్లు అందే అవసరం ఎక్కువగా ఉంటుంది అని ఈ ప్రాంత ప్రజలు ప్రభు త్వాన్ని కోరుతున్నారు. అయితే డిస్ట్రిబ్యూటర్‌లో నిరుతగినన్ని వెళ్లే విధంగా లేకుండా తలుపులు లేకపోవడం వల్ల విచ్చలవిడిగా డిస్ట్రిబ్యూటర్‌లలో సాగునీరు పోవడం వల్ల ఆయకట్టు రైతులకు నీరు సరిగ్గా అందడం లేదు అని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారుఅయితే ఆయా డిస్ట్రిబ్యూటర్‌లలోలస్కర్లను పెట్టిన తగినన్ని నీటిని వదిలే పరిస్థితి లేకపోవడం వల్ల నీళ్లు వృధాగా కాలువల ద్వారా పోతున్నాయని వీపనగండ్ల చిన్నంబావి పెంట్ల వెల్లి మండలాల రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు జూరాల కాలువ ప్రారంభమైనప్పటి నుండి చివరి ఆయకట్టు పెంట్లవెల్లి మండలానికి ఒక రెండు మూడు సార్లు తప్ప ఇప్పటివరకు సాగునీరు వెళ్లలేదని కొండూరు సంపత్‌రావు పల్లి తూముకుంట పెంట్లవెల్లి రైతులుతమ ఆవేదనను వెలుగు తున్నారు ప్రాజెక్టులు ఉన్నప్పటికి మాకు సరిగ్గా సాగునీరు రావడం లేదని వేసుకున్న పంటలు ఎండిపోతు న్నాయని వారు తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వము రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణరావు స్పందించి ఈ కాలువల మెయింటెన్స్ కోసం నిధులు మంజూరు చేయిం చాలని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు ఈ అస్తవ్యస్తమైన టువంటి కాలవలను సరి చేస్తేనే సాగునీరు అందుతుందని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### జూరాల కాలువల మరమ్మత్తులు చేయించాలి



జూరాల ప్రాజెక్టు కింద చివరి ఆయకట్టుకు సాగునీరు అందాలంటే కాలువల్లో మరమ్మతులు చేపట్టి ప్రధాన కాలువ లైనింగ్ జమ్ము గడ్డిలు తొలగంచడంతోపాటు డిస్ట్రిబ్యూటర్లకు నీల్లు ఎక్కువ వెళ్లకుండా తలుపులు బిగించి ఏర్పాటు చేస్తే సాగునీరు చివరాయకట్టుకు అందే అవకాశం ఉంటుందని రవీందర్ జూరాల ఆయకట్టు రైతు ప్రభుత్వా న్ని కోరారు. గత పది సంవత్సరాల నుండి జూరాల ఆయకట్టుకు ప్రభుత్వం ఎలాంటి నిధులు మంజూరు చేయకపోవడం వల్ల సాగునీరు ముందుకు వెళ్లడం లేదని కాల్వల రిపేరింగ్ కూడా చేయలేదని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

**- సమ్మిరెడ్డి రవీందర్, జూరాల ఆయకట్టు రైతు**

### చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం లేదు



గోపాల్‌దిన్నె రిజర్వాయర్ నుండి జూరాల ప్రధాన కాలువ ద్వారా సింగోరం సంపత్‌రావుపల్లి తూము కుంట కొండూరు పెంట్లవెల్లి గ్రామాలకు వెళ్లే బ్రాంచి కెనాల్కు సాగునీరు వెళ్లకపోవడం వల్ల పంట చేతికోచ్చే సమయంలో ఎండిపోతు న్నాయి అని నీళ్ల స్వామి అనే రైతు తెలిపారు బ్రాంచ్ కెనాల్‌కు సాగునీరు రావాలంటే 36 డిస్ట్రిబ్యూటర్లకు తులపులు ఏర్పాటు చేసినప్పుడే చివరి ఆయకట్టుకు సాగునీరు అందుతుందని మెయింటెనెన్స్ కాలువలపు లేకపోవడం వల్ల నీళ్లు వృధాగా పోయి రైతుల పంట పొలాలకు నీళ్లు రావడంలేదని ఆయన తెలిపారు. జూరాల అధికారులు స్పందించి కాలువల్లో పేరుకుపోయిన టువంటి చెట్లు, జమ్ముగడ్డి పూడికతీతలు తొలగించి సాగునీరు అందించాలని ఆయన డిమండ్ చేశారు.

**-నీళ్ల స్వామి, రైతు**

# పనులు వేగవంతం చేయాలి

- విద్యకు అధిక ప్రాధాన్యత..
- అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం కింద మెరుగైన వసతులు
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 10 ప్రభాతవార్త :** అమ్మ ఆదర్శ పాఠశాలలుగా గుర్తించిన పాఠశాలలో జరుగుతున్న మౌలిక వసతులకు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్న శ్రీనివాస్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం మహబూబ్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, మహబూబ్‌నగర్ మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని షాబజార్ ఉన్నత పాఠశాల, రాజేంద్రనగర్ ప్రాథమిక పాఠశాల, గాంధీరోడ్ ఉన్నత పాఠశాల, కొన పాలమూరు ఉన్నత పాఠశాల, ప్రైమరీ పాఠశాలలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలలుగా కొన్నింటిని గుర్తించి ఆయా పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక వసతులను కల్పించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అమ్మ ఆదర్శ పాఠశాలలుగా గుర్తించిన ఆదర్శ పాఠశాలలో



పాఠశాలల్లో పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్

విద్యార్థులకు అవసరమైన తాగునీరు టాయిలెట్లు, విద్యుత్ అవసరమైన మేరకు తరగతి గదులు నిర్మాణాలు, భవన రిపేరు చేయడం, పాఠశాల భవనానికి రంగులు వేయడం, పాఠశాల పరిసరాల్లో పరిశుభ్రత తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని అన్ని విధాలా అమ్మ ఆదర్శ పాఠశాలను దేశంలోనే ఆదర్శంగా నిలిచే విధంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ కృతనిశ్చయంతో ఉందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, కౌన్సిలర్ ముస్తాక్,మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, ఎంఈ బెంజిమన్, బస్వరాజు, ఎఈ హరి కృష్ణ, ఎఇఇ వైష్ణవి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# 15ఏండ్లు దాటితే స్క్రాపింగ్..?

- కాలుష్యం తగ్గించేందుకు కేంద్రం చర్యలు
- స్ర్కాపింగ్ పాలసీతో మొదలైన చర్చ
- వాహనాలను రోడ్లపైకి వస్తే చర్యలు తప్పవా..
- కేంద్రం నిబంధనలతో వాహనదారుల ఆందోళన
- స్పష్టమైన ఆదేశాలు రాలేదు : డీటీవో శివలింగయ్య

3లో..

# అక్రమ ఇసుక రవాణాను ప్రొత్సహిస్తున్నదెవరు?

- ఇసుక దందాలో ఎవరికెంత...?!
- అధికారుల కనుసన్నల్లో యథేచ్ఛగా ఇసుక రవాణా?
- ప్రభుత్వ పథకాల పేరుతో అక్రమ ఇసుక దందా...



డంప్ చేసిన ఇసుకను టిప్పర్లలో తరలిస్తున్న దృశ్యం



డంప్ చేసిన ఇసుక

**వంగూరు, జూన్ 10 ప్రభాతవార్త:** ఇసుక అక్రమ రవాణాను నియంత్రించే చట్టాలను చీకట్లు కమ్మేస్తున్నాయి. కారు చీకట్లో ఇసుక మాఫియా తన పని తాను చేసుకుంటూ పోతుంది. దుందుభీ వాగు ఇసుకకు మంచి డిమాండ్ ఉండటంతో అక్రమ ఇసుక రవాణా మూడు పువ్వులు, ఆరు కాయలుగా విరజిల్లుతుంది. వంగూరు మండలం పోతారెడ్డిపల్లి, డిండిచింతపల్లి, ఉల్పర పరివాహక ప్రాంతాల్లో ఉన్న దుందుభీ నదీ నుంచి ఇసుకను తోడుతూ పరిసర ప్రాంతాలను డంపింగ్ కేంద్రాలుగా ఏర్పాటు చేసుకుంటున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపమా, కాసుల కక్కుర్తి వెరిసి అక్రమ ఇసుక రవాణాదారులకు ఇసుక వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరజిల్లుతోంది. పేరుకేమో ప్రభుత్వ పథకాలు, చేరేవేసేదే ప్రైవేటు భవన నిర్మాణ దారులకు. ప్రభుత్వానికి చెల్లించేది కొంతైంతై...ఇసుకాసురులు మింగిదే కొండంతగా ఉంది. పరిసర వాగు నుంచి ఇసుక వ్యాపారులు తమ పొలాలు, సన్నిహితుల స్థలాల్లో డంపింగ్‌లు చేసుకొని ఇసుక వ్యాపారాన్ని బహిరంగంగా నిర్వహించుకుంటున్నారు. ఒక్కసారి వేబిల్ తీసుకున్నామా, ఎంతైన ఇసుకను తోడుకోవచ్చు... అమ్ముకోవచ్చు. అధికారులకు ముట్టజెప్పాల్సింది ముట్టజెబితే సరి. నదీ పరివాహక ప్రాంతాల్లో అక్రమ ఇసుక రవాణా చేయడంతో నదీలో నుంచి ఇసుకను తీయడం వల్ల కోతకు గురై పంట భూములు ఎడారులుగా మారుతున్న రెయింబవళ్లు ఇష్టరాజ్యాంగా అక్రమార్కులు ఇసుక రవాణా చేస్తూ జేబులు నింపుకుంటున్న సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. డిండి దుందుభి వాగులో అంతు పొంతు లేకుండా సాగుతున్న ఇసుక తవ్వకాల్లో భూగర్భజలాలు అడుగంటి పోతున్నాయి. నెలసరి మాముళ్ల మత్తులో జోగుతున్న అధికారులు ఈ అక్రమాలను పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో బాహటంగానే పట్టపగలే తమ ఇష్టానుసారంగా డిండిచింతపల్లి, పోతారెడ్డిపల్లి గ్రామ పరిసర ప్రాంతాల్లో అక్రమ ఇసుక రవాణా సాగుతోంది. ఇష్టరాజ్యంగా తొవ్వొత్తున్న ఇసుక తవ్వకాల్లో నదీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న గ్రామాల్లోని బోరు బావుల్లో వ్యవసాయ పొలాల్లో ఉన్న బోరు బావుల్లో భూగర్భజలాలు అడుగంటిపోతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుందుభీ వాగు నుంచి కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ పట్టణాల్లో ప్రభుత్వ పనులకు –మిగతా3లో..

# ప్రజావాణి కార్యక్రమం చాలా క్రమ పద్ధతిలో జరుగుతుంది

- ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్, జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తుంది: రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి

**వనపర్తి ప్రతినిధి జూన్10 ప్రభాతవార్త:** ప్రజల సమస్యలు పరిష్కరంచేందుకు జిల్లా కలెక్టర్, వారి యంత్రాంగం చాలా చిత్తశుద్ధితో పనిచేస్తోందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి ప్రశంసించారు. ఎన్నికల కోడ్ ముగిసినందున సోమవారం ఉదయం ఐ.డి.ఒ.సి ప్రజావాణి హాల్లో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహించి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించే కార్యక్రమం చేపట్టారు ప్రజావాణి కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాద్యక్షుడు జి. చిన్నారెడ్డి అకస్మాత్తుగా హాజరై పరిశీలించారు. ప్రతి మంగళవారం, శుక్రవారం హైదరాబాద్ లోని ప్రజాభవన్‌లో జరిగే రాష్ట్ర ప్రజావాణి విభాగానికి ఇన్చార్జి అయిన ఆయన జిల్లాలో ప్రజావాణి ఏ విధంగా జరుతుంది స్వయంగా పరిశీలించి కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. చాలా సేపటి వరకు కూర్చుని ప్రజల ఫిర్యాదులు ఎలా తీసుకుంటున్నారు. వాటి పరిష్కరానికి తీసుకుంటున్న చర్యలను గమనించారు. వచ్చిన ఫిర్యాదులను కలెక్టర్, అదనపు కలెక్టర్ పరిశీలించి అక్కడే ఉన్న అధికారులకు ఆదేశాలు ఇవ్వడం, వెబ్ కాన్ఫరెన్స్‌లో ఉన్న మండల స్థాయి అధికారులకు ఆదేశాలు ఇవ్వడం కంప్యూటర్ లో ఆన్లైన్ చేయడం చూసిన ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు తన సంతృప్తి వ్యక్తం చేశారు. హైదారాబాద్ సైతం రేపటి నుండి ఈ పద్ధతిని అనుసరిస్తామని చెప్పారు. తక్షణం పరిష్కరించాల్సిన ఫిర్యాదులను నేరుగా తనకు పంపేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల సమస్యకు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అదే విధంగా విద్యా, వైద్యం, వ్యవసాయం పై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలియజేశారు. పాఠశాల పునఃప్రారంభం ఘనంగా చేపట్టాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మామిడి ఆకు తోరణాలు, కొబ్బరి మట్టలు కట్టి పండగ వాతావరణం కల్పించాలని సూచించారు. ఇప్పటికే పాఠశాలలకు అవసరమైన మౌళిక సదుపాయాలు పూర్తి చేయడం జరిగిందని, వాటిని పరిశుభ్రంగా ఉంచేందుకు సిబ్బందిని నియమించడం పై రాష్టస్థాయిలో ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయనికి కావలసిన విత్తనాలు, ఎరువుల కొరత లేదని, రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు తన క్షేత్ర స్థాయి సిబ్బంది ద్వారా కాలువల పరిశీలన చేయించాలని, ఎక్కడైనా పూడికతీత లేదా మరమ్మత్తు లాంటివి అవసరం అయితే వాటిని త్వరగా చేయించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి అధ్యక్షతన వహించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలియజేశారు పాఠశాలల పునఃప్రారంభం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికే అన్ని పాఠశాలలకు మౌళిక సదుపాయాలు పూర్తి అయ్యాయని, పిల్లలకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు అన్ని సిద్ధంగా ఉన్నాయని తెలియజేశారు జిల్లాలోని రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు ఉన్నాయని,నకిలీ విత్తనాలను అరికట్టడానికి టాస్క్ ఫోర్స్ బృందాలు పనిచేస్తున్నట్లు వివరించారు. అంతకుముందు అనంతరం ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులను సాదరంగా ఆహ్వానించి శాలువతో సత్కరించారు. ఈ రోజు ప్రజావాణిలో మొత్తం 70 ఫిర్యాదులు వచ్చాయి.విటీని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.మిషన్ భగీరథ నల్లా కనెక్షన్‌ల సర్వే గ్రామ స్థాయిలో చేపడుతున్న ఇంటింటి నల్లా కనెక్షన్, సమస్యల పై సర్వే పకడ్బందీగా నిర్వహించాలని రోజువారి నివేదిక ఇవ్వాల్సిందిగా జిల్లా పంచాయతీఅధికారినీ ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యంనగేష్,జిల్లాఅధికారులు ప్రజావాణికార్యక్రమంలో పాల్గొన్నారు.



ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు



# ప్రజావాణి ఫిర్యాదులకు తక్షణమే పరిష్కారం చూపాలి

### గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల ప్రతినిధి జూన్ 10 ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ స్వీకరించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆసరా పెన్షన్ల కోసం 23, ధరణి సమస్యల పరిష్కారం కోసం 10 దరఖాస్తులతో పాటు మొత్తం 56 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యల పరిష్కారం పెట్టుకున్న దరఖాస్తులను పెండింగులో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. జిల్లా నుండి నీట్ పరీక్షలో ర్యాంకు సాధించిన కుమారి అక్షయకు జిల్లా కలెక్టర్ అభినందనలు జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన కుమారి యన్.అక్షయకు ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. నీట్ పరీక్షలో జాతీయ స్థాయిలో మంచి ర్యాంకు సాధించి ఎంబిబిఎస్ సీటుకు అర్హత పొందినందున ఆమెతో పాటు వారి కుటుంబ సభ్యులకు కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. ముమ్మందు బాగా చదివి విజయాలను సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, ముసిని వెంకటేశ్వర్లు, ఆర్డీవో రామచందర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ సంతోష్

# ప్రజావాణికి వచ్చే ధరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్



ధరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 10 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్, అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, సీతారామారావు ధరఖాస్తులు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చిన ధరకాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణికి వచ్చిన వారు పదే పదే రాకూడదని, అర్హతను బట్టి వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో సమస్య పూర్వపరాలను వివరించాలన్నారు. అప్పుడే ప్రజావాణిపై ప్రజలకు ఒక నమ్మకం ఏర్పడుతుందన్నారు. ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హజరు కావాలన్నారు. భూ సమస్యలపై 7 ఫిర్యాదులు అందాయని, డీపీఓ, ఆర్‌డబ్ల్యూఓ, వెటర్నరీ, ఎంపీడీఓ, ఏడీఎస్ఎల్ఆర్, డీఈఓ, లేబర్ ఆఫీస్ శాఖలకు ఒక్కొక్కటి చొప్పున ఫిర్యాదులు అందాయని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

### ధరణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి.రవినాయక్
- ప్రజావాణిలో ఫిర్యాదుల స్వీకరణ

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 10 ప్రభాతవార్త:** సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి ద్వారా ప్రజలు అందించిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించబడిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల నుండి రెవెన్యూ, సర్వేల్యాండ్ రికార్డ్సు శాఖ, పంచాయతీరాజ్, స్త్రీ,శిశు సంక్షేమశాఖ, ఎస్సీ అభివృద్ధి శాఖ, ఇతర శాఖలకు సంబంధించిన దరఖాస్తులు అంద జేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని తహసిల్దార్‌లను ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ ప్రతిరోజు టెలి కాన్ఫరెన్స్ ద్వారా పెండింగ్ దరఖాస్తుల పురోగతి సమీక్షిస్తారని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు, డిఆర్‌ఓ కెవివి రవికుమార్, జడ్పీ సీఈఓ రాఘవేంద్రరావు, ఆర్డీఓ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ జి. రవినాయక్

## జాతీయ స్థాయిలో మక్తల్ పేరు మారుమ్రోగాలి

● మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



పతకాలు సాధించిన విద్యార్థులను సన్మానిస్తున్న దృశ్యం

**మక్తల్, జూన్10 ప్రభాతవార్త:** గత కొంత కాలంగా మక్తల్ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో విశేషంగా రాణిస్తూ ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చారని ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ జాతీయస్థాయి క్రీడల్లోనూ తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి మక్తల్ పేరును జాతీయ స్థాయిలోనూ మారుమ్రోగేలా చేయాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. ఈనెల 6,7 తేదీల్లో హనుమకొండ జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్రస్థాయి సీనియర్ అండ్ కిడ్స్ అథ్లెటిక్స్ పోటీల్లో మక్తల్, చిట్యాల విద్యార్థులు పాల్గొని తమ అసమాన క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్ర స్థాయిలో మొత్తం 11 పతకాలను సాధించారు. ఈ సందర్భంగా సోమవారం వారిని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తన నివాసంలో ఘనంగా సన్మానించి, ప్రత్యేకంగా అభినందించారు. మక్తల్ ప్రాంతంలోని విద్యార్థులు క్రీడల్లో రాణించేందుకు గానుతనవంతు సహయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. క్రీడల్లో విశేషంగా రాణిస్తే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించిన భరత్, మౌలాలి, మహేష్, వరుణ్, పార్వతి, విష్ణు, అరవింద్, జనార్ధన్‌తో పాటు వీరికి శిక్షణ అందించిన కోచ్‌లైన్ జగదీష్, రాజులను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి వెంకటేష్‌శెట్టి, కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణారెడ్డి, గవినోళ్ల గోపాల్‌రెడ్డి, రవికుమార్, రంజిత్ పాల్గొన్నారు.

## కారు డ్రైవర్‌పై కేసు నమోదు

**వెల్దండ, జూన్10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎంజీ కాలనీ తండాకు చెందిన రాత్లావత్ మంగ్యానాయక్ ఆదివారం తన ద్విచక్ర వాహనంపై ఎంజీ కాలనీ నుంచి కల్వకుర్తికి వెళ్తుండగా, చత్తీస్‌ఘడ్ రాష్ట్రం కబీర్‌దాస్ జిల్లాకు చెందిన మోహన్‌సాహు శ్రీశైలం నుంచి హైదరాబాద్‌కు తన షిఫ్ట్ కారులో వెళ్తుండగా వెల్దండ మండల కేంద్రంలో సమీపంలో చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో మంగ్యానాయక్ మృతి చెందాడు. మృతుడు భార్య రజిత ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్ మోహన్‌సాహూపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రవి తెలిపారు.

## బీజేపీ నాయకుల సంబురాలు



**వంగూరు, జూన్ 10 ప్రభాతవార్త:** ముచ్చటగా మూడోసారి దేశ ప్రధానిగా నరేంద్రమోడీ ప్రమాణ స్వీకారం చేయడంతో వంగూరు మండల కేంద్రంలో బీజేపీ నాయకులు బాణసంచా పేల్చి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్రమోడీ ప్రధాని కావడం భారత దేశ ప్రజల అదృష్టమని, ప్రపంచ దేశాల్లో భారత ప్రఖ్యాతిని కొనసాగిస్తున్నారని, నేడు ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నారని వారు పేర్కొన్నారు. భారతదేశాన్ని విశ్వగురువుగా నిలిపిన విశ్వ విజేత నిరంతరం పేద ప్రజల సంక్షేమం, భారతదేశ ఔనత్యాన్ని కాపాడే వ్యక్తి ప్రధానిగా ఉండటం భారతదేశానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు నెల్లోజు రమేష్, అందుగుల వెంకటస్వామి, బాలస్వామిగౌడ్, భక్తవత్సల్, మధు, దేవేందర్, బాల్‌రాజుగౌడ్, రమేష్, ఎర్రవోలు మహేష్, వేణు, రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

## పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను నిజమైన లబ్ధిదారులకు కేటాయించాలి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

**కల్వకుర్తి, జూన్ 10 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ భూమి సర్వే నెం.99లో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను నిజమైన లబ్ధిదారులకు కేటాయించాలని సోమవారం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు ఆధ్వర్యంలో లబ్ధిదారులు, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్‌తో కలిసి తహసీల్దార్ ఇబ్రహీంకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూం ఇండ్లు త్వరగా కేటాయించాలని, డబుల్ బెడ్‌రూం ఇండ్లలో అసాంఘీక కార్యక్రమాలు, డోర్స్ వాటర్ ట్యాంకులుశిథిలమవుతున్నాయని,అదే కాకుండా అల్పాదాయ వర్గాలకు చెందిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల లబ్ధిదారులు ఇంటి అద్దెలు కట్టలేక నానా అవస్థలు పడుతున్నారన్నారు. త్వరగా నిజమైన లబ్ధిదారులను గుర్తించి వారికి ఇండ్లు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో లబ్ధిదారులు పద్మ జయమ్మ, భాగ్యమ్మ, నరసింహ సుభాన్, శ్రీనివాసులు ఉన్నారు.

## ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**ఆత్మకూర్ జూన్ 10 ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు నోటుపుస్తకాలు నోట్బుక్స్‌లను విక్రయించరాదంటూ ప్రభుత్వం స్పష్టంగా పేర్కొన్నప్పటికి ఆత్మకూరు అమరచింత మండలాలలో మాత్రం ప్రైవేట్ పాఠశాలల యాజమానులు యదేచ్ఛగా పాఠ్యపుస్తకాలు అమ్ముతున్నారని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకులు సోమవారం రోజు ఆత్మకూరు మండల విద్యాధికారి భాస్కర్ సింగ్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు వనపర్తి జిల్లా అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ మఖ్తల్ నియోజకవర్గం లోని పలు ప్రైవేటు పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు నోటుబుక్స్‌లు, విద్యార్థులకు బ్యాగులు, బూట్లు వంటివి విక్రయిస్తూ పేద ప్రజల నుండి పెద్ద మొత్తంలో ఫీజులు దండుకుంటున్నారని ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు. ప్రైవేటు పాఠశాలల్లో సీబీఎస్సీ విధానంలో విద్యను కొనసాగిస్తున్నప్పటికి ఎలాంటి పాఠ్యపుస్తకాలు గానీ నోటి పుస్తకాలు గాని విక్రయించకుడదంటూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ ఒకటి విడుదల చేసినప్పటికి అధికారుల ఉదాసీనత మూలంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు నిర్లక్షిణ్యంగా వివరిస్తున్నారని ఆయన ఆరోపించారు ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు విద్యాధికారులు ప్రైవేటు పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించి ప్రైవేట్ పాఠశాల యజమానుల దోపిడిని ఆరికట్టాలని లేనిపక్షంలో పిడిఎస్యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లుగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు నరేష్, శివా, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



మండల విద్యాధికారికి వినతి పత్రం సమర్పిస్తున్న నాయకులు

# కలెక్టర్‌తో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి భేటీ

### నియోజకవర్గంలో పెండింగ్ అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలని విజ్ఞప్తి

**వనపర్తి ప్రతినిధి జూన్10 ప్రభాతవార్త:** వనపర్తి నియోజకవర్గంలో పెండింగ్ అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలని అన్ని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి బి.ఆర్.ఎస్ ప్రజాప్రతినిధులతో కలిసి నియోజకవర్గంలో వివిధ మండలాలలో జిల్లా కేంద్రములో గత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు నిధులు మంజూరి ఉండి ఆగిపోయాయని ఇట్టి పనులు వెంటనే చేపట్టాలని కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు. జె.ఎన్.టి.యు ఇంజనీరింగ్ కాలేజీ కోసం 5 కోట్లు మొదటివిడత , రెండో విడత 32 కోట్లు మంజూరి వున్నాయి వెంటనే ప్రారంభించాలని విజ్ఞప్తి జిల్లా కేంద్రంలో బైపాసు రోడ్ పనులు ప్రారంభించాలని అగ్రికల్చర్ కాలేజీ ఒక కోటి 50 లక్షలు మంజూరు ఉన్నాయి వెంటనే చేపట్టాలని పాలిటెక్నిక్, నూతన హాస్పిటల్,ప్యాలెస్ ఆధునీకరణ చిట్యాల, పీర్లగుట్ట డబల్ బెడ్ రూమ్స్ దగ్గర కనీస సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి ఎస్.టి సబ్ ప్లాన్ రోడ్స్ పూర్తి చేయాలని విజ్ఞప్తి అసంపూర్తిగా ఉన్న రోడ్ విస్తరణ పాలిటెక్నిక్ నపుండి రామాలయం వరకు చేపట్టాలి ఎస్.డి.ఎఫ్ నిదులలో 5కోట్లు మాత్రమే ఖర్చు జరిగింది మిగతా 15 కోట్లు నిధులు పనుల కోసం ప్రారంభించాలి పెబ్బేరు స్టేడియం పనులు ప్రారంభించాలి. టౌన్ హాల్ మిగతా పనుల పూర్తి ప్రారంభించాలి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వెసైడ్ మార్కెట్ ప్రారంభానికి చర్యలు తీసుకోవాలి 33/11కెవి మెడికల్ కళాశాలఏర్పాటు చేయాలి డ్రైనేజీ తీసుకోవాలి, పోల్స్ పెబ్బేరు పట్టణంలో మార్చాలి రోడ్ల విస్తరణలో ఇళ్ళు కోల్పోయిన వారికి



జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం ఇస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

ప్లాట్లు కేటాయించాలి. పెబ్బేరు నందు డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయాలి అమృత్ సంబంధిత పనులు ప్రారంభించాలి పై అభివృద్ధి పనులు గూర్చి వివరించారు. ప్రజాప్రతినిధులు తమ సమస్యలన్నీ కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు సావదానంగా విన్న కలెక్టర్ గతములో ప్రారంభం అయిన పనుల పట్ల పూర్తి అవగాహన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీదర్, జెడ్పిటిసి లు పద్మ వెంకటేష్, రఘుపతి రెడ్డి,ఎంపిపిలు శ్రీదర్ రెడ్డి, సేనాపతి, మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ, వైస్ కరేస్వామి , మాజీ మార్కెట్ చైర్మన్లు పి. రమేష్ గౌడ్, లక్ష్మారెడ్డి, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల, అశోక్ పాల్గొన్నారు.

# గృహజ్యోతిపై ఆందోళన అవసరం లేదు

**మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ జిల్లా ఇప్పటికే 98 వేల వినియోగదారులకు పథకం అమలు**

**ఆధార్‌కార్డు, రేషన్‌కార్డుకు బిల్ నంబర్ అనుసంధానం చేయాలి**

**ఎస్‌ఈ రమేష్ వెల్లడి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 10 ప్రభాతవార్త:** గృహజ్యోతి అమలుపై మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఎస్ఇ పివి రమేష్‌తో సోమవారం విద్యుత్ కార్యాలయంలో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం అమలు చేస్తామని, ఎన్నికల కోడ్ వల్లనే ఈ పథకం ఆలస్యం అయిందని ఆయన చెప్పారు. ఎస్ఇ రమేష్ మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 98 వేల వినియోగదారులు ఈ పథకాన్ని పొందుతున్నారని, ఇంకా ఇప్పటి వరకు ఈ పథకం అమలు కానివారు గృహజ్యోతి కోసం మున్సిపల్



ఎస్సీ రమేష్‌తో సమావేశమైన ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

కార్యాలయంలో ఆధార్‌కార్డు, రేషన్‌కార్డుతో విద్యుత్ వినియోగదారుడి నంబర్‌తో అనుసంధానం చేయాలని ఆయన వినియోగదారులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, ఎస్‌ఈ పివి రమేష్, డిఇ చంద్రమౌళి, ఎఈ జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ పంటల్లో జాగ్రత్తలు పాటించాలి : కేవీకే కోఆర్డినేటర్

**వంగూరు, జూన్ 10 ప్రభాతవార్త:** ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేసే పత్తి, వరి పంటల సాగులో జాగ్రత్తలు పాటించి ఏ సమయంలో ఎలాంటి రసాయన ఎరువులు వాడితే అధిక దిగుబడులు వస్తాయో వ్యవసాయాధికారుల సలహా, సూచనమేరకు ఎరువులు, విత్తనాలు వాడాలని కేవీకే కోఆర్డి నేటర్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.సోమవారం వంగూరు గేటు సమీపంలో ఉన్న వైవీ.ఫంక్షన్‌హాల్‌లో ఉన్న వ్యవసాయాధికారిణి తనూజరాజ్ అధ్యక్షతన నిర్వహించిన రైతు అవగాహన సదస్సు కార్యక్రమానికి జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి చంద్రశేఖర్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేవీకే కోఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ డ్రమ్ సీడర్‌తో వరి సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని, రైతులకు శ్రమ తగ్గుతుందని ఆయన తెలిపారు.పీఎస్‌బీ యొక్క లాభాలు,ఎరువులవాడకం, వరి పంట సాగులో కలుపు నివారణకై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగారైతులు అడిగి ప్రశ్నలకు సమాధానాలిస్తూ వ్యవసాయాన్ని అభివృద్ధి పర్చేందుకు ప్రతినిత్యం అధికారులు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. అనంతరం జెడ్పీటీసీ కేవీఎన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యవసాయ సాగు కోసం పీఎసీఎస్ కేంద్రాల ద్వారా ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచిందని, సరైన సమయంలో రైతులు విత్తనాలను విత్తినట్లు అయితే అధిక దిగుబడులు సాధించి రైతన్న అభివృద్ధి చెందుతారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పాటు పడుతుందని, రైతు అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పండిట్‌రావు, రంగాపూర్ సింగిల్ విండో చైర్మన్ కుడుముల సురేందర్‌రెడ్డి, డైరెక్టర్ రాజారంగారావు, ఏఈఓలు ప్రేమ్‌కుమార్, సంతోష్, హరిణి, రైతులు వెంకటస్వామి, నవీన్‌రెడ్డి, ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కేవీకే కోఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి

# తెలంగాణలో గ్యారంటీ లేని కాంగ్రెస్ పాలన

● రైతులకు రూ. 2 లక్షలు రుణమాఫీ వెంటనే చేపట్టాలి ● ఇండ్లు లేని పేదలకు తక్షణమే ఇండ్లు మంజూరు చేయాలి ● బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్

**మక్తల్ రూరల్, జూన్ 10 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ లేని పాలన కొనసాగిస్తుందని బీఎస్పీ నారాయణపేట జిల్లా బొది గేలి శ్రీనివాస్ విమర్శించారు. సోమవారం మక్తల్ పట్టణ కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షులతో పార్టీ బలోపేతం, ప్రజా ప్రభుత్వ వ్యతిరేక, ప్రజా సమ స్యలపై పోరాటం గురించి పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రైతులకు ఇచ్చిన 2 లక్షల రుణ మాఫీ, జీరో కరెంటు బిల్లులు, గృహలక్ష్మి పథకం కింద పేదలకు పక్కా ఇండ్లు మంజూరు చేయకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. మోస పూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీపై ప్రజా పోరాటం తప్పదన్నారు. తక్షణమే రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం 2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేని ఎడల జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లాఆర్గనైజింగ్ సెక్రెటరీ బండారిచంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జుట్ల నరెందర్, మక్తల్ అసెంబ్లీ ఇంఛార్జి పాలెం వెంకటయ్య,అసెంబ్లీ అధ్యక్షులు గువ్వల తిరుపతి, మక్తల్ మండల అధ్యక్షులు పరశురాం, మాగనూరు మండల అధ్యక్షులు సగరం రమేష్, కృష్ణ మండల అధ్యక్షులు మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి ఎర్రకృష్ణ, బీఎస్పీ నాయకులు గౌతమ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్

# మున్సిపల్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ నాయకుల ధర్నా

**ఆత్మకూర్ జూన్ 10 ప్రభాతవార్త:** మఖ్తల్ నియోజకవర్గం లోని ఆత్మకూర్ మున్సిపల్ కార్యాలయం ముందు సోమవారం రోజు టిఆర్ఎస్ బిజెపి నాయకుల అక్రమాలపై విచారణ జరిపించాలంటూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు రాష్ట్ర కల్లుగీత కార్మిక పారిశ్రామిక సంఘం అధ్యక్షులు నాగరాజుగౌడ్ మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయ పరిధిలో టిఆర్ఎస్ బిజెపిలకు చెందిన రాజకీయ నాయకులు పొలిటికల్ మాఫియాగా ఏర్పడి పట్టణంలోని ప్రభుత్వ భూములను కబ్జా చేసి అమాయక ప్రజలకు విక్రయించి పెద్ద ఎత్తున దోపిడికి పాల్పడ్డారని తీవ్రస్థాయిలో ఆరోపించారు ఆత్మకూరు చేపట్టినటువటి రోడ్ల విస్తరణలో భాగంగా కొంతమందికి లబ్ది చేకూర్చేలా వ్యవహరించి లక్షలాది రూపాయల ముడుపులు దండుకున్నారని ఆయన ఆరోపించారు ఆత్మకూరు పరమేశ్వర స్వామి చెరువు సమీపంలో అదసమీపంలో అదనంగా ప్రభుత్వ భూమిని కబ్జా చేసి షాపింగ్ కాంప్లెక్స్‌లుగా నిర్మాణాలు చేపట్టి ఇతరులకు విక్రయించి సొమ్ము చేసుకున్నారని ఆయన ఆరోపించారు. అంతేకాకుండా పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయ భూమికి సంబంధించి దాదాపు మూడు ఎకరాలలో ప్లాట్లుగా ఏర్పాటుచేసి అమాయక ప్రజలకు విక్రయించారని వారన్నారు. ఖనాపూర్ శివారు పరిధిలో కానీ సింగంపేట శివారు పరిధిలో కానీ ప్రభుత్వ భూములను కబ్జా చేసి పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడ్డారని ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు ప్రభుత్వ భూములను కాపాడేందుకు జిలల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో పాటుగా రాష్ట్ర ముఖ్యమంత్రికి సైతం వినతిపత్రం సమర్పించి దోషులను శిక్షించేవరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లుగా ఆయన హెచ్చరించారు. పట్టణంలోని బిఆర్ఎస్ బిజెపికి చెందిన కౌన్సిలర్లు ముఠాగా ఏర్పడి ప్రభుత్వ స్థలాలతో పాటుగా ప్రైవేటు ప్లాట్ల యజమానుల ద్వారా కూడా 10శాతం ల్యాండ్ ను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారని తక్షణమే ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ స్పందిచి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో వనపర్తి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మొగలి గంగాధర్‌గౌడ్ మఖ్తల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తులసిరాజు యాదవ్ ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ నల్లగొండ శ్రీనివాసులు తదితరులతో పాటుగా పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్న నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

# కెటిదొడ్డి మండల కేంద్రంలో చదువుల పండగ ముగింపు కార్యక్రమం

**కెటిదొడ్డి, జూన్ 10 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమ్మర్ రెమెడియల్ సెంటర్‌ల ముగింపు కార్యక్రమాన్ని ఎంవి స్వచ్ఛంద సంస్థ తరపున నిర్వహించడం జరిగింది. 40 రోజులు స్వచ్ఛందంగా మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో వెనుకబడిన విద్యార్థులకు, అదేవిధంగా డ్రాపవుట్ విద్యార్థులకు తెలుగు, గణితం చదవడం, రాయడం నేర్పించడం జరిగింది. జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ ప్రోత్సాహంతో ఎంవి ఫౌండేషన్ యూత్ ఫాలోఅప్ చేస్తూ సమ్మర్ రెమెడియల్ సెంటర్లు నిర్వహించడం జరిగింది. సమ్మర్ రెమిడియల్ సెంటర్ ముగిస్తూ యూత్‌కు జిల్లా విద్యాశాఖ ఎంఈఓ సురేష్, ఎంవి ఫౌండేషన్ నేషనల్ ఆర్. వెంకట్‌రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు ప్రశంసా పత్రాలు యువతకు అందజేశారు. కార్యక్రమంలో ఎంవి ఫౌండేషన్ నేషనల్ కన్వీనర్ ఆర్. వెంకట్‌రెడ్డి, జిల్లా సెక్రెటేరియల్ అంపయ్య, ఎంఈఓ సురేష్, సీఆర్పీఎఫ్ మండల సభ్యులు, యువత, వివిధ గ్రామాల నుంచి వచ్చిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన భరత్‌ప్రసాద్

**కల్వకుర్తి, జూన్ 10 ప్రభాతవార్త:** రాష్ట్ర రాజధాని ఢిల్లీలో కేంద్రమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన గంగపురం కిషన్‌రెడ్డిని సోమవారం ఆయన కార్యాలయంలో నాగర్‌కర్నూల్ జిల్లా బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా అభివృద్ధికి మీవంతు సహయ సహకారాలు అందించాలని ఆయనకోరారు.తెలంగాణ ప్రాంతం నుంచి కిషన్ రెడ్డి కేంద్రమంత్రిగా ఎంపిక కావడం చాలా సంతోషకరంగా ఉందన్నారు.



## కేంద్రమంత్రిగా ఎన్నికైన కిషన్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న కొండయ్య

**మక్తల్ రూరల్, జూన్ 10 ప్రభాతవార్త:** దేశ రాజధాని ఢిల్లీలో ఎన్డీఏ కూటమి సారథ్యంలో భారత ప్రధాని నరేంద్రమోడీ ప్రమాణ స్వీకారం అనంతరం తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర మంత్రిగా ప్రకటించిన గంగాపురం కిషన్‌రెడ్డిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి. కొండయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్రమోదీతో పాటు 72 మంది కేంద్ర మంత్రులుగా ప్రకటించిన అధిష్టానం అందులో తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర మంత్రులుగా గంగాపురం కిషన్‌రెడ్డిని బండి సంజయ్‌ను ప్రకటించడం చాలా శుభ సూచకమన్నారు. అలాగే గతంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పారీన అనేక సవాళ్లను ఎదుర్కొని ప్రజలకు దగ్గరైందని భవష్యత్తులో తెలంగాణకు మరో కేంద్ర మంత్రిని ప్రకటిస్తుందని అందులో పాలమూరు బిడ్డ ఎంపి అరుణమ్మను ప్రకటించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బిసి కులగణన చేపట్టాలి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న బిసి సేన నాయకులు

**జడ్చర్ల, జూన్ 10 ప్రభాతవార్త:** బిసి కులాల గణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలు నిర్వహించాలని జడ్చర్ల తహసిల్దార్ సత్యనారాయణరెడ్డికి బిసి సేన నాయకులు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిసిసేన మండల అధ్యక్షులు బొల్లెమోని నిరంజన్, మండల ప్రధాన కార్యదర్శి గొడుగు నరసింహులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒకరోజులో సకల జనుల సర్వే నిర్వహించి సబ్బండ వర్గాల ప్రజల సంపూర్ణ సమాచారాన్ని, సేకరించిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వారం గడువు లోపల రాష్ట్రంలోని బిసిల జనాభా గణన సంపూర్ణంగా చేపట్టవచ్చు అని ఆలస్యం చేయడం కేవలం రాజకీయ కారణమేనని, తక్షణమే ముఖ్యమంత్రి, బిసి కులాల ఘనంగా చేపట్టి, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలలో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని ఎడల బిసి సేన ఆధ్వర్యంలోరాష్ట్ర వ్యాప్తంగాఆందోళనకార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో బిసి సేన మండల అధ్యక్షులు బొల్లెమోని నిరంజన్, మండల ప్రధాన కార్యదర్శి గొడుగు నర్సిములు, జిల్లా నాయకులు గోపాల్, వెంకటేష్, శివశంకర్, రాములు, సుధాకర్, జహంగీరు పాల్గొన్నారు.

## ఘనంగా చెన్నిపాడు బీరప్ప, పుట్టల ఎల్లమ్మ ఉత్సవాలు

**చిన్నంబావి, జూన్ 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మియాపూర్ గ్రామంలో గోపాల, ఒడే వంశస్థుల ఆధ్వర్యంలో వారి ఆరాధ్యదైవం చెన్నుపాడు బీరప్ప, చెన్నుపాడు పుట్టల ఎల్లమ్మ దేవతల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సోమవారం మియాపూర్ గ్రామంలో బీరప్ప, ఎల్లమ్మ ఉత్సవాలను గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో దర్శించుకుని బండారుతో మొక్కులు చెల్లించుకుని అనంతరం పొటేళ్లను బలిచ్చి తమ వంశాభివృద్ధి చెందాలని మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలో బంధుమిత్రులు, ఆడపడుచులు వేలాది మందిగా బీరప్పను దర్శించుకుని ఘనంగా పండగను నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రతి 9 సంవత్సరాలకు ఒకసారి ఉత్సవాలు నిర్వహిస్తారని అందులో భాగంగా సోమవారం నిర్వహించిన ఉత్సవాలు తమకు అభివృద్ధిని ఆకాంక్షించే విధంగా మొక్కుకోవడం జరిగిందని వారన్నారు. కార్యక్రమంలో గోపాలఒడే వంశస్థుల గోపాల మల్లయ్య, గోపాల దేవేంద్రం, గోపాల తరుణ్, ఒడే ఆంజనేయులు, ఒడే బీరయ్య, ఒడే పరశురాముడు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ట్రస్టు చైర్మన్ సోమనాద్రి

**ఇటిక్యాల, జూన్ 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొండేరు గ్రామానికి చెందిన మంద నడిపి సవరన్న కూతురు ఎస్తేరు రాణి వరుడు భాను ప్రకాష్ వివాహం జమ్మిచేడు గ్రామంలో జరిగిన వివాహానికి కొండేరు గ్రామానికి చెందిన శంకరమ్మ సేవాదళం ట్రస్టు చైర్మన్ పోతురాజు సోమనాద్రి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట బీచుపల్లి, యోహాన్, బజారన్న, రాజు, బీసన్న తదితరులు పాల్గొన్నారు.



## ప్రొ॥ జయశంకర్ బడిబాట



బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

**ఉప్పునుంతల, జూన్ 10 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉప్పునుంతల ప్రాథమిక బాలుర పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ప్రొ॥జయశంకర్ బడిబాట కార్యక్రమం చురుకుగా సాగుతుంది. ఈ సందర్భంగా బడిఈడు పిల్లలు 40 మందిని ప్రభుత్వ పాఠాలలో చేర్పించారు. బాలుర పాఠశాలలో చదువుకున్న 10 మంది విద్యార్థులు గురుకులాలకు ఎంపికయ్యారని ప్రభుత్వం పాఠశాలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజన పథకం తదితర అంశాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు అంకితభావంతో అవగాహన కల్పించడంతో 40 మంది విద్యార్థులను పాఠశాలలో చేర్పించినట్లు పాఠశాల హెచ్ఎం లక్ష్మీనారాయణ తెలిపారు. కార్యక్రమంలో ఆ పాఠశాల హెచ్ఎం లక్ష్మినారాయణతో పాటు బాలమణి, శ్రీనివాసులు, వెంకటేష్, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలి



**మల్దకల్ జూన్ 10 ప్రభాతవార్త :** 6 నుండి 14 సంవత్సరాల వయసు గల బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని , ఎవరైనా పొలం పనులకు పంపించి బాల కార్మికులుగా మారిస్తే వారిపై లేబర్ అధికారులు, జిల్లా బాలల పరిరక్షణ అధికారులు చట్టరీత్యా చర్యలు తీసుకుంటారని మల్దకల్ మండలం ప్రత్యేక అధికారిని సీఈఓ కాంతమ్మ అన్నారు. సోమవారం మండలం కేంద్రం లోని రైతు వేదిక భవనంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఇన్చార్జీ ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల స్థాయి సమన్వయ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాఠశాల స్థాయిలో గ్రామ విద్యా కమిటీని ఏర్పరిచి, కమ్యూనిటీ , స్వయం సహాయక మహిళా సంఘాలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అమ్మ, ఆదర్శపాఠశాల కమిటీల సహాయముతో బడి ఈడు పిల్లలను అందరినీ గుర్తించి వారిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, మౌలిక సౌకర్యాలు, మధ్యాహ్న భోజనం, ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు,వర్క్ బుక్కులు ఇవ్వడంతోపాటు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా తల్లిదండ్రులకు చైతన్యపరచాలని అన్నారు. ఇంటింటికి వెళ్లి సర్వే చేసి 6 నుండి 14 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలందరి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలని, ఈ విద్యా సంవత్సరంలో బడి మానివేసిన విద్యార్థులు ఇక్కరు కూడా లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారని మండల నోడల్ అధికారి నరేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ఏఎస్ఐ ఈశ్వర్య, ఏపిఎం నరహరి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రమేష్, నరసింహ స్వామి, రాజేందర్,హాస్టల్ వార్డెన్ కృష్ణ,అంగన్‌వాడి సూపర్వైజర్‌నాగరాణి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, మహిళా సంఘాల సభ్యులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో నాగుపాము



నాగుపామును పట్టుకున్న కృష్ణసాగర్

**కొత్తకోట జూన్ 10 ప్రభాతవార్త:** కొత్తకోట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాల నాలుగున్నర అడుగుల పెద్దనాగుపాము కనిపించింది. కాలేజీలకు స్కూళ్లకు వేసవి సేలవులు పూర్తి కావస్తుండడంతో రెండు రోజుల తర్వాత ప్రారంభం కానున్న సందర్భంగా కళాశాల సిబ్బంది గదులను శుభ్రం చేస్తు ఉండగా నాలుగున్నర అడుగుల పెద్దనాగుపాము కనిపించడంతో పాఠశాల సిబ్బంది భయభ్రాంతులకు గురయ్యారు. పాఠశాల కళాశాల ప్రిన్సి పల్ దయాకర్‌కు పాము ఉన్న విషయాన్ని తెలుపగ వెంటనే కొత్తకోట ఎస్సైకి స్పందించి కృష్ణ సాగర్ ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగ కృష్ణ సాగర్ అమడబాకుల సమీపంలో ఉన్న సాంఘిక సంక్షేమ కళాశాలకు చేరుకొని తరగతి గదిలో ఉన్న నాగుపామును బయటికి తీసుకుని వచ్చి నీళ్ల క్యాన్‌లో బంధించారు. ఈ సందర్భంగా కృష్ణ సాగర్ మాట్లాడుతూ వేసవికాలం అనం తరం ప్రారంభం కానున్న జూనియర్ కళాశాలలు, స్కూల్‌లను ముందుగా తెరిపించుకుని పరిసరాలను చెత్త చెదారం లేకుండా శుభ్రం చేసుకో వాల్సిందింగా సూచించారు. ఎక్కడైనా విషపూరిత సర్పలు, జంతువులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు.

## రహదారిని పరిశీలించిన అధికారులు



రోడ్డును పరిశీలిస్తున్న పంచాయతీరాజ్ అధికారులు

**పాన్‌గల్ జూన్ 10 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మహమ్మదాపూర్ నుండి కంబల్లాపూర్ వరకు గతంలో చేపట్టిన పనులు నిలిచిపోయాయి. కాగా సోమవారం పంచాయతీరాజ్ ఈ అండ్ సి అధికారి కనక రత్నం ఎస్పీ రామ్మోహన్ రావులు పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో చేపట్టిన పనులను సమీపంలోని రైతులు తమ వ్యవసాయ పొలాలు రోడ్డు నిర్మాణంలో పోవడం జరుగుతుందని తమకు పరిహారం చెల్లించాలని రైతులు హైకోర్టును ఆశ్రయించడంతో పనులు నిలిచిపోవడం జరిగింది. హైకోర్టు తీర్పు మేరకు 20 ఫీట్ల లోపు రోడ్డును పరిశీలించడం జరిగిందన్నారు కోర్టు ఆదేశాల మేరకు రోడ్డు నిర్మాణం చేపడతామని వారు తెలిపారు కార్యక్రమంలో సీఈ శివ కుమార్, క్యాసి సుబ్బారావు, ఈఈ మల్లయ్య ,డీఈ చెన్నయ్య ,ఏఈలు విద్యాసాగర్ రెడ్డి, రమణ తదితరులు ఉన్నారు.

## ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు




వెంగలాయిపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

**పాన్‌గల్ జూన్ 10 ప్రభాతవార్త:** ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన బోధన అందుతుందని ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ యాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని వెంగలాయపల్లి చిక్కేపల్లి గ్రామాల్లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న పథకాలు ఉచిత పాఠ్యపుస్తకాలు దుస్తులు మధ్యాహ్న భోజనం మౌలిక వసతులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు విద్యార్థులలో ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్పీ కార్యలయంలో ప్రజావాణి కార్యక్రమం

**వనపర్తి ప్రతినిధి జూన్ 10 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యలయంలో వనపర్తి జిల్లా ఇన్చార్జ్ ఎస్పీ అయిన నాగర్‌కర్నూల్ ఎస్పి గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, ఆదేశానుసారం వనపర్తి అడిషనల్ ఎస్.పి ఎఆర్ వీరా రెడ్డి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. పరిష్కరించల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేయడం జరిగింది సోమవారం జిల్లా నలుమూలల నుండి మొత్తం 08 ఫిర్యాది దారులు రావడం జరిగింది. పరస్పర గొడవలు 03, భార్యాభర్తల ఫిర్యాదులు 01, భూ తగదా ఫిర్యాదులు 04



# 15ఏండ్లు దాటితే స్క్రాపింగ్..?

- కాలుష్యం తగ్గించేందుకు కేంద్రం చర్యలు
- స్క్రాపింగ్ పాలసీతో మొదలైన చర్చ
- వాహనాలను రోడ్లపైకి వస్తే చర్యలు తప్పవా..
- కేంద్రం నిబంధనలతో వాహనదారుల ఆందోళన
- స్పష్టమైన ఆదేశాలు రాలేదు : డీటీవో శివలింగయ్య





వాహనాలు స్క్రాపింగ్ చేస్తున్న దృశ్యం (ఫైల్)

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 10, ప్రభాతవార్త :** 10ఏండ్లు దాటిన వాహనాలు రోడ్లపైకి అనుమతి ఇవ్వరంటూ సోషల్ మీడియాలో వస్తున్న వార్తల నేపథ్యంలో వాహనదారులు కొంత ఆందోళన చెందుతున్నారు. లక్షలు, వేల రూపాయలు పెట్టి కొనుగోలు చేసి, ఇష్టంగా చూసుకుంటున్న తమ వాహనాలు ఇక ఇంటికే పరిమితం కానున్నాయా...చెత్త కింద లెక్క కట్టాల్సిందే...వాహనాలు స్క్రాప్ కింద తక్కుతుక్కుగా చేయాల్సిందేనా అంటే అవుననే అంటున్నాయి తాజా పరిణామాలు. కాలుష్యం తగ్గించేందుకు, అన్‌ఫిట్ వాహనాలను తీసివేసేందుకు కేంద్రం స్క్రాపింగ్ పాలసీ అమలు చేయనున్నది. కొత్త డ్రైవింగ్ లైసెన్స్ నిబంధనల, పాత ప్రభుత్వ వాహనాలను దశలవారీగా రద్దు చేయాలనే కేంద్రం ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహదారుల శాఖ మంత్రిత్వ శాఖ తమ వాహనాను ఎవరైనా తక్కుక ఇస్తే ప్రోత్సాహకాలు సైతం ఇస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. రిజిస్ట్రేషన్ అయిన రోజు నుంచి 15ఏండ్ల వరకే వాహనాలు రోడ్లపైకి తీసుకొచ్చేందుకు అనుమతి ఇవ్వాలని కేంద్రం యోచిస్తున్నది. గడువు ముగిసిన వాహనాలను ఫిట్‌నెస్, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని నిర్ణయం కేంద్రం తీసుకోనున్నట్లు తెలుస్తున్నది. అయితే ఎలాంటి వాహనాలకు అనుమతి ఇవ్వాలి, 15ఏండ్లు దాటిన అన్ని వాహనాలకు అనుమతి ఇవ్వరా, ట్యాక్స్ వాహనాలకు, నేషనల్ పర్మిట్ ఉన్న వాహనాలపై, స్కూల్ బస్సులు, హెవీ వెహికిల్, టూ వీలర్ లాంటి వాహనాలపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో తెలియాలంటే ఇంకా స్పష్టమైన ఆదేశాలు రావాల్సి ఉన్నది. అయితే ఇలాంటి అన్ని అంశాలపై కచ్చితమైన నిర్ణయం తెలియాలంటే స్క్రాపింగ్ పాలసీపై కేంద్రం స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాల్సి ఉన్నది. ఇదిలా ఉండగా 15 ఏండ్లు దాటిన వాహనాలు ఉమ్మడి పాలమూరు జిల్లాల్లో సుమారు 74వేల వాహనాలు ఉన్నట్లు సమాచారం. అందులో మహబూబ్‌నగర్ జిల్లాలో అత్యధికంగా ఉన్నాయి.

**అసలు ఏంటీ స్క్రాపింగ్ పాలసీ:** వెహికిల్ స్క్రాపింగ్ పాలసీని కేంద్రం 2021 మార్చిలో ప్రకటించింది. వాహనాలను తుక్కుగా మార్చేందుకు కేంద్రం గతంలో సుమారు 70కి పైగా సంస్థలకు అనుమతి ఇవ్వగా వాటిలో సుమారు 38సంస్థల వరకు తమ కార్యకలాపాలను ప్రారంభించాయి. స్క్రాపింగ్ పాలసీతో పాత వాహనాలను తుక్కుగా మారిచ వాటి నుంచి వచ్చే ఇనుము,అల్యూమినియం,రబ్బర్,ప్లాస్టిక్ కేబుల్స్ మళ్లీ వినియోగిస్తే కార్ల ధరలు భారీగా తగ్గుతాయని కేంద్రం భావిస్తున్నది. వాహనాలు కేవలం వయస్సు ఆధారంగా స్క్రాప్ చేయబడవు. ఎమిషన్ టెస్ట్,బ్రేకింగ్ టెస్ట్, సేఫ్టీ కాంపోనెంట్ టెస్ట్ నిర్వహించి ఫిట్‌నెస్‌లో పరీక్షలో ఫెయిల్ అయిన వాహనాలను రద్దు చేస్తారు. అయితే వాహనదారులు స్వచ్ఛందంగా తమ వాహనాలకు స్క్రాపింగ్‌కు ఇస్తారి అనేది ప్రశ్నార్థకంగా మారింది.తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు ఎలాంటి స్క్రాపింగ్ పాలసీ అందుబాటులోకి రాలేదు.

**స్రాపింగ్ పాలసీ అమల్లోకి రాలేదు : డీటీవో, శివలింగయ్య, మహబూబ్‌నగర్**

15ఏండ్లు దాటిన వాహనాలను స్క్రాప్ కింద పరిగణలోకి తీసుకోవాలని ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన ఆదేశాలు రాలేదు. కేంద్ర ప్రభుత్వం ఇంకా ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదు. అయితే స్కూల్ బస్సుల విషయంలో 15ఏండ్లు దాటిన వాహనాలను మాత్రం అనుమతి ఇవ్వడం జరగదు. అదేవిధంగా నేషన్ పర్మిట్ ఉన్న వాహనాలు కూడా 15ఏండ్లు దాటితే నేషనల్ పర్మిట్ రద్దు చేస్తాం. మన వద్ద ఇప్పటివరకు స్క్రాపింగ్ పాలసీ రాలేదు.

## బడి ఈడు గల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

### 19 వరకు కొనసాగనున్న బడిబాట

**ఇటిక్యాల,జూన్ 10 ప్రభాతవార్త:** మండలంలో ఆరు నుండి 14 సంవత్సరాల వయసు గలిగి బడి ఈడు గల పిల్లలను బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మండల స్పెషల్ ఆఫీసర్ ఇరిగేషన్ శాఖ ఈఈ విజయ్‌కుమార్‌రెడ్డి, ఎంపిడిఓ మహ్మద్ హజార్ మొహియుద్దీన్, ఎంఈఓ రాజు ఉపాధ్యాయులకు సూచించారు. సోమవారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలోని సరస్వతి పాఠశాలకు చెందిన ఆడిటోరియంలో బడిబాట కార్యక్రమంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సమావేశం నిర్వహించారు. సమావేశంలో అధికారులు మాట్లాడుతూ బడిబాట కార్యక్రమం 19 వరకు కొనసాగుతుందని అంగన్‌వాడి కేంద్రాలలో చదువుకుంటున్న 5 సంవత్సరాలు దాటిన పిల్లలను 1వ తరగతిలోకి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అలాగే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులను అదే గ్రామంలోని ఉన్నత పాఠశాలలో 6వ తరగతిలోకి చేర్పించాలని ఆదేశించారు. గ్రామంలో ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడి టీచర్లు, మహిళా సంఘం సభ్యులు, పాఠశాల చైర్మన్లు అందరు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ మహ్మద్‌హజార్ మోహియుద్దిన్



ఒక కమిటీగా ఏర్పాటు చేసుకుని ఇంటింటికి తిరిగి అర్హత గల పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించాలని అలాగే 6 నుండి 14 సంవత్సరాల పిల్లలు పాఠశాలలో ఉండేలా చూడాలని అంతేకాక తల్లిదండ్రులకు కూడా విద్య పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. 19 వరకు జరిగే బడిబాట కార్యక్రమంలో అన్ని శాఖల ఆధ్వర్యంలో విజయవంతం చేయాలని కోరారు. మంగళవారం గ్రామాలలో ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడి టీచర్లు, మహిళా సంఘం సభ్యులు, పాఠశాల చైర్మన్లు సమావేశం ఏర్పాటు చేసుకుని గ్రామాలో అర్హత గల పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా కార్యక్రమం నిర్వహించుకోవాలని అధికారులు సూచించారు. అనంతరం బడిబాట కార్యక్రమానికి సంబంధించి కరపత్రాలను అధికారులు, ఉపాధ్యాయులు విడుదల చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఈఈ విజయ్ కుమార్‌రెడ్డి, ఎంపిడిఓ మహ్మద్ హజార్ మోహియుద్దిన్ ఎంఈఓ రాజు, ఎంపిఓ భాస్కర్ యాదవ్, పంచాయతీరాజ్ ఏఈ పాండురంగారావు, పాఠశాలప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 10 ప్రభాతవార్త :** వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాలుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్‌అండ్‌బి అధికారులకు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆదేశాలుజారీ చేశారు.సోమవారం సాయంత్రం ఆర్‌అండ్‌బి అధికారులతో తనక్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేసమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ పరిధిలోని ముఖ్యమైన రోడ్లు, ఆర్‌అండ్‌బి పరిధిలోకి తీసుకు రావాలని అధికారులకు సూచించారు. అలాగే స్థానికంగా ఉన్న పాత భవనాలకు అవసరమైనచోట మరమ్మతు చేయాలనిఆయన సూచించారు. కార్యక్రమంలోఈఈ సంధ్య, ఈఈ శ్రవన్‌ప్రకాష్ సమీక్షలో పాల్గొన్నారు.

**2.10 లక్షల ఎల్‌ఓసి అందజేత:** హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి చెందిన సిహెచ్ తిరుపమ్మ భర్త వెంకటేష్‌కి చికిత్స నిమిత్తం రూ. 2,10,000ల ఎల్‌ఓసి కాపిని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి సోమవారం తనక్యాంపు కార్యాలయంలో అందించారు. కార్యక్రమంలో సిహెచ్ వెంకటేష్, సిరాజ్‌ఖాద్రి, లక్ష్మణ్‌యాదవ్,శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

## సంగంబండ ఆయకట్టు భూములకు సాగునీరందిస్తాం

### మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మక్తల్,జూన్ 10 ప్రభాతవార్త :** ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లోనే సంగంబండ రిజర్వాయర్ వద్ద పెండింగ్‌లో ఉన్న కాలువ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి ఆయకట్టు భూములకు సాగునీరందిస్తామని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం ఆయన మక్తల్ మండలంలోని సంగంబండ వద్ద రిజర్వాయర్‌ను పరిశీలించి ఇరిగేషన్ శాఖ అధికారులకు పలు సూచనలను చేశారు. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో కృష్ణానదితో పాటు పెద్ద వాగుకు వరద ప్రవాహం వస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉంటూ సంగంబండ, భూత్పూర్ రిజర్వాయర్లను పూర్తి స్థాయిలో నింపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా సాగునీరు వృధా కాకుండా ఆయకట్టు భూములకు సాగునీటిని అందించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గవినోళ్ల గోపాల్‌రెడ్డి, జి. లక్ష్మారెడ్డి, అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

## అక్రమ ఇసుక రవాణాను ప్రొత్సహిస్తున్నదెవరు?

(మొదటి పేజీ తరువాయి)

అధికారుల వద్ద ఇసుక రవాణాకు అనుమతులు తీసుకునే ఇసుక వ్యాపారులు తమ ఇష్టానుసారంగా ఇసుకను తరలిస్తూ డంపింగ్‌లు చేసి రాత్రివేళల్లో అధికారుల కన్నుసైగల్లో ఇసుకను హైదరాబాద్, కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ ప్రాంతాలకు టిప్పర్ల ద్వారా సరఫరా చేసి లాభాలు గడిస్తున్నారు. ప్రభుత్వం పేరుతో ఇసుక వ్యాపారులు తమ దందాలను యథేచ్ఛగా కొనసాగిస్తూ అడ్డొచ్చిన అధికారులకు మేము పలాన వారికి చెందిన వారమని చెప్పిన వినకపోవడంతో బెదిరింపులకు గురి చేసి తమ వ్యాపారాలను మూడు ట్రాక్టర్లు, ఆరు లారీలుగా కొనసాగిస్తున్నారు. ఇప్పటికైన జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ పనులకు సంబంధించి అనుమతులతో నడుస్తున్న ఇసుకను అక్రమాలకు చోటు లేకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైన ఉందని పలువురు కోరుతున్నారు.




దుందుభి నదీలో హిటాచీతో ఇసుకను తోడుతున్న దృశ్యం

## నీళ్లు విడుదల చేయాలని ఈఎన్‌సి అధికారులతో మాట్లాడిన గద్వాల ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి జూన్10 ప్రభాతవార్త:** నెట్టెంపాడు జురాల కాలువలకు నీటిని వదలాలని గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి నీటిపారుదల శాఖ ఈఎన్సితో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలిపారు. ఇటీవల కర్ణాటక రాష్ట్రంలో భారీ వర్షాలు కురవడంతో నారాయణపురం, ఆల్మట్టి డ్యామ్ లలో నీరు సంవృద్ధిగా వచ్చి చేరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. దిగువన ఎమ్మెల్యే నెట్టెంపాడు ప్రాజెక్టు, జురాల ప్రాజెక్టు నీళ్లు రావడంతో నెట్టెంపాడు లిఫ్ట్ 1 ద్వారా నీటిని విడుదల చేయాలని ఈఎన్‌సి నీటి పారుదల అధికారితో సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నుండి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఫోన్‌లో మాట్లాడడం జరిగింది. రైతులకు పంట పొలాలకు వరి నార్లు వేసుకుని సమయం ఐనందున రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చెరువులు, కాలువలకు నీళ్లు నింపే విధంగా కృషి చేయాలని కోరారు.

## గద్వాలో కృషి విజ్ఞాన, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలు ఏర్పాటు చేయాలి



వీసి రఘునందన్ రావు, చల్లా శ్రీనివాస్ శెట్టిలకు వినతిపత్రం ఇస్తున్న మోహన్ రావు

**గద్వాల ప్రతినిధి జూన్ 10 ప్రభాతవార్త:** గద్వాలలో కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని వీసి రఘునందన్ రావు, ఎస్. బి.ఐ ఎండి చల్లా శ్రీనివాస్ శెట్టిలకు గద్వాల జిల్లా సీనియర్ సిటిజన్ ఫోరం కన్వీనర్ మోహన్ రావు సోమవారం వినతిపత్రం ఇచ్చరు. హైదరాబాద్లోని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో జరిగినటువంటి 3వ కాన్వకేషన్ కార్యక్రమం సందర్భంగా వారిని కలిసి వినతిపత్రం అందజేశారు. కృషి విజ్ఞాన కేంద్రాన్ని, వ్యవసాయ పాలిటెక్నిక్ గద్వాలలో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ ప్రాంత రైతులకు ఆర్థికంగా తోడ్పాటు కావాలని కోరారు. ఈ ప్రాంతం వాసి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్గా ఉండడం ఆనందదాయకం అన్నారు, కాబట్టి ఆయనకు వ్యక్తిగతంగా కలిసి ఈ అభివృద్ధి పరంగా సహకరించాలని ఆయనకు విన్నవించుకున్నారు. సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు మోహన్రావు రాష్ట్ర గవర్నర్ రాదాకృష్ణన్ సమక్షంలో ఎస్.బి.ఐ చల్లా శ్రీనివాసులు శెట్టిని ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్, ప్రిన్సిపల్ సెక్రెటరీ రఘునందన్ రావుకు వినతిపత్రం ఇచ్చారు. దీనికి సంపూర్ణంగా సహకరించాలని జోగులాంబ గద్వాల జిల్లా అభివృద్ధి పథంలో మీ వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. గద్వాల తాలుకా లోని ధరూర్ మండల్ దోర్నాలా గ్రామంలో అవసరమైన ప్రభుత్వం స్థలం ఉన్నందున అక్కడ కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు వీసి రఘునందన్ రావుకు విన్నవించారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని మోహన్ రావు తెలిపారు. ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో నవోదయ సుధాకర్, అనంత రెడ్డి, జైపాల్ రెడ్డి, అక్బర్ బాషాలు ఉన్నారు.

## ఏకరూప దుస్తులు అందజేత

**చిన్నచింతకుంట,జూన్ 10 ప్రభాతవార్త:** కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యనభ్యసించే బాలికల దుస్తులను ఎంపిడిఓ సుధాకర్‌రెడ్డి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ అధికారి హేమలతకు అందజేశారు. సోమవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే బాలికలందరికి ఉచిత ఏకరూప దుస్తులను పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా ఉపాధ్యాయులతోపాటు ప్రజాప్రతినిధులు కూడా కృషి చేయాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు మహమూద్, దేవరకద్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్, ఐకెపి ఎపిఎం విష్ణుచారి, కాంగ్రెస్ నాయకులు అశోక్, నాగరాజ్, అమ్రేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో ఘనంగా బాలకృష్ణ జన్మదినోత్సవం



**ఆత్మకూర్ జూన్ 10 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో సోమవారం రోజు హిందూపురం ఎమ్మెల్యే ప్రముఖ సినీ నటులు నందమూరి బాలకృష్ణ జన్మదినోత్సవ వేడుకలను బాలకృష్ణ అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పైలమాల వేసిన అనంతరం బాలకృష్ణ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ అభిమాన సంఘం నాయకులు ఎస్.టి.డి శ్రీనివాసులు తిరుపతయ్యగౌడ్ తదితరులు మాట్లాడుతూ బాలకృష్ణ సినిమాలలో నటిస్తూనే ప్రజలకు సంబంధించిన సేవా కార్యక్రమాలు విస్తృత పరచడంలో అగ్ర భాగాన నిలిచారంటూ కొనియాడారు బసవ తారకం ఆసుపత్రి ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాలలోని పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూ ప్రజల అభిమానాన్ని చూడకున్నారని ఆయన పేర్కొన్నారు.అనంతరం బలకృష్ణ జన్మదినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పట్టణంలో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మాజీ సర్పంచ్ కట్టెలమండి రాములు బాలకృష్ణ అభిమాన సంఘం నాయకులు చెందిన భాష తదితరులతో పాటుగా పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అసంక్రమిక వ్యాధుల స్క్రీనింగ్ ఆరోగ్య సమాచార సేకరణ

### జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రామచంద్రరావు

**వనపర్తి ప్రతినిధి జూన్ 10 ప్రభాతవార్త:** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సమావేశ మందిరం నందు పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఎమ్ ఎల్ హెచ్ పిలకు, ఏ.ఎన్.ఎం.లకు, డాటా ఎంట్రీ ఆపరేటర్‌కు ఎన్‌సిడి కార్యక్రమం నందు నిర్వహిస్తున్న స్క్రీనింగ్ గురించి సమీక్ష నిర్వహించడం జరిగింది ఏఎన్‌ఎంలు వారికి నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ఆశాల సహకారంతో 30 సంవత్సరాలు దాటిన వారందరికి అసంక్రమిక వ్యాదుల గురించి స్క్రీనింగ్ నిర్వహించాలని, అందరికి ఆబాకార్డులు జనరేట్ చేయాలని, ఎం ఎల్ హెచ్ పి లు వారి పరిధిలోని ఎన్సిడి మందులు వాడుతున్న వారందరికి ప్రతినేలా ఫాలో అప్ చేసి ట్రీట్మెంట్ పెట్టాలని ఆదేశించడం జరిగింది. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ప్రతినెల 10 శాతం జనాభాను లక్ష్యంగా నిర్దేశించుకుని 30 సంవత్సరాలు దాటిన వారందరికి స్క్రీనింగ్ చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ అశోక్, పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సూపర్వైజర్లు సుబ్బలక్ష్మి, సూర్యనారాయణ సహకరించడం జరిగింది.

